క్లుప్తంగా

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు గురువారం ఉదయం 10గంటలకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెక పూడి గాంధీ శంకుస్థాపన చేయనున్నారు. డివి జన్ పరిధిలో రూ.84లక్షలతో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఆదిత్యనగర్‌లో రూ.49లక్షలతో స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణం, నందమూరినగర్ రాంరెడ్డి చికెన్ సెంటర్ వద్ద రూ.35లక్షలతో సీసీరోడ్డు నిర్మాణం పనులను కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, అధికారు లతో కలిసి ప్రారంభిస్తారని కార్పొరేటర్ కార్యా లయ సిబ్బంది ఓ ప్రకటనలో పేర్కొంది.

మధుమేహ వ్యాధికి సరికొత్త చికిత్స విధానం

రాయదుర్గం: మధుమేహ వ్యాధి కోసం సరి కొత్త చికిత్స విధానాన్ని అభివృద్ధి చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని ఎస్పైర్ బయోనెస్ట్ ఇంక్యుబేటర్‌లోని స్టార్టప్ సంస్థ 'రీజెన్ ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్' ఆధ్వర్యంలో ఈ సరికొత్త చికిత్స విధానాన్ని రూపొందించారు. రోగి చిన్నపేగు ద్వారా డైటరీ గ్లూకోజ్‌ను గ్రహించడాన్ని నిరోధిం చడం ద్వారా గ్లూకోజ్ స్థాయిలు తగ్గుతాయని, తద్వారా డయాబెటీస్ నిరోధించబడుతుందని రీజెన్ ఇన్నోవేషన్ సహ వ్యవస్థాపకుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం వంగల, రీజెన్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఉదయ్ సక్సేనాలు తెలిపారు. టైప్–2 వ్యాధిగ్రస్తుల్లో రక్తంలో గ్లూకోజ్‌ను తగ్గించడా నికి ఈ కొత్త విధానం తోడ్పడుతుందన్నారు.

యూరాలజీ వైద్యుల అరుదైన చికిత్స

సాక్షి, సిటీబ్యూరో: వృషణాలు మెలితిరిగి, తీవ్రమైన నొప్పితో బాధ పడుతున్న 18 ఏళ్ల యువకుడికి నగరంలోని ఏషియన్ ఇని స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) వైద్యులు చికిత్స చేసి ఊరట కల్పించారు. అంతేకాకుండా అతను ఓ వృ షణం కోల్పోకుండా కాపాడారు. సికింద్రాబాద్ ఏఐఎన్‌యూకు చెందిన కన్సల్టెంట్ యూరా లజిస్టులు డా.రాఘవేంద్ర కులకర్ణి, డా.సూరజ్ పిన్ని తెలిపిన వివరాల ప్రకారం..నగర యువ కుడికి తొలుత ఎడమ వృషణం, గజ్జల్లోను నొప్పి రావడంతో ఏఐఎన్‌యూకు తీసుకొ చ్చారు. పరీక్షలు చేస్తే కొద్దిపాటి సమస్య తప్ప అన్నీ సాధారణంగానే ఉన్నాయి. కానీ, ఎడమ వైపు ఎపిడైడిమిస్ మాత్రం బాగా లావుగా కని పించింది. ఇంటర్మిటెంట్ టెస్టిక్యులర్ టోర్షన్ (ఐటీటీ) ఉంటుందన్న అనుమానాన్ని చెప్పి, శస్త్రచికిత్సే పరిష్కారమని వైద్యులు చెప్పారు. అయితే అప్పటికి వెళ్లిపోయిన వారు.. నాలుగు రోజుల తర్వాత నొప్పి బాగా ఎక్కువ కావడం తో యువకుడిని మళ్లీ ఏఐఎన్‌యూకు తీసుకొ చ్చారు. అప్పుడు ఆ యువకుడి ఎడమవైపు అండకోశంలో నీరు బాగా చేరినట్లు వైద్యులు గుర్తించారు మరిన్ని పరీక్షల తర్వాత వృషణా లకు రక్తాన్ని సరఫరా చేసే స్పెర్మాటిక్ కార్డ్ మెలితిరిగిందని, దానివల్ల వృషణాలు కూడా మెలికపడ్డాయని తేలింది. దీంతో వెంటనే ఆ యువకుడికి శస్త్రచికిత్స చేశారు.

ఆరోగ్య సేవలను బలోపేతం చేయాలి


సాక్షి, మేడ్చల్ జిల్లా: మాతా శిశు ఆరోగ్య సేవ లను బలోపేతం చేయడం లక్ష్యంగా పని చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ సంబంధిత వైద్యాధికా రులను ఆదేశించారు. రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి టి.హరీష్‌రావు ఆదేశాల మేరకు బుధవారం మేడ్చల్‌లో ఆరోగ్య సేవల జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ కోట్యానాయక్‌తో కలిసి ఆయన జిల్లా సమన్వయ సమావేశాన్ని నిర్వ హించారు. జిల్లాలోని ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో వైద్య సిబ్బంది బర్త్ ప్లానింగ్, ఐఎఫ్ఏ టాబ్లెట్స్, కుటుంబ నియంత్రణ, ఆరోగ్య మహిళా, 24 గంటల ల్యాబ్, ఎమర్జెన్సీ ఆపరేషన్లు, పోస్ట్ మోర్టర్మ్ సేవలను నిర్వహించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ సూచించారు. మేడ్చల్– మల్కా జిగిరి జిల్లాలో సి–సెక్షన్‌లను తగ్గించాలన్న మంత్రి హరీష్‌రావు దార్శనికతపై ప్రత్యేక శ్రద్ధ, చొరవ, చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన ఆదే శించారు. గైనకాలజిస్ట్, అనస్తిషియా వైద్యు లకు, అవాంఛిత సిజేరియన్లను తగ్గించాల న్నారు. ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధా రణ ప్రసవాలను ప్రోత్సహించడమే లక్ష్యంగా వైద్యాధికారులు, వైద్యులు పనిచేయాలన్నారు.

సేవలను విస్తృతం చేయాలి

జిల్లాలోని డయాగ్నోస్టిక్స్ సెంటర్ల సేవలు, టెలీ కాన్సులేషన్, అవుట్ పేషెంట్ మాడ్యూల్, ప్రభు త్వ ఆసుపత్రుల్లో మందుల అందజేత వంటి విషయాలను డీఎంహెచ్ఓ అడిగి తెలుసుకు న్నారు. కొత్త వైరస్‌లు, అంటువ్యాధులు ప్రబల కుండా వైద్యాధికారులు అహర్నిశలు కష్టపడుతు న్నారని వారి సేవలను డాక్టర్ శ్రీనివాస్ కొని యాడారు. సీఆర్‌పీలో శిక్షణ పొందేందుకు వైద్య సిబ్బందిని గుర్తించడంతోపాటు కార్యాచరణ ప్రణాళిక, శిక్షణా షెడ్యూల్‌ను ఖరారు చేయాల ని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రతి మాస్టర్ ట్రైనర్‌కు సంబంధించి ఒక్కో బ్యాచ్‌కి 20 చొప్పున 3 బ్యాచ్‌లలో ప్రతీ రోజు 60 మంది వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంద న్నారు. ప్రజా ఆరోగ్య కార్యక్రమాలపై వైద్య సి బ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తీవ్రంగా పరిగ ణించి చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. సమావేశంలో మల్కాజిగిరి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రసాద్, ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు, పాల్గొన్నారు.

వందల కోట్ల స్క్రాప్ కేవలం రూ.67 కోట్లకేనా?

- టెండర్‌లో అవకతవకలు జరిగాయని వెల్లువెత్తిన ఆరోపణలు
- టెండర్ల అవినీతిపై పోరాడతాం: టీఎస్‌టీఎస్ చైర్మన్
- ఎక్కువ కోట్ చేసిన వారికే టెండర్ దక్కింది: ఐడీపీఎల్ జీఎం



బాలానగర్‌లోని ఐడీపీఎల్ కంపెనీ ప్రవేశద్వారం

బాలానగర్: బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలో ఐడీపీఎల్ అంటే తెలియని వారుండరు. ఇం డియన్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ (ఐడీపీఎల్)ను 1961 సంవత్సరంలో ప్రారంభిం చారు. 1992 సంవత్సరం వరకు పెద్ద మొత్తంలో ఇక్కడ మందులు తయారు చేసేవారు. ఆ తర్వాత సంస్థ మూతపడింది. అత్యుత్తమమైన ఎన్నో మం దులు తయారు చేసిన సంస్థలోని మిషనరీని (స్క్రాప్)ను వేలం వేశారు. అయితే దాంట్లో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు వెల్లువె త్తుతున్నాయి.

స్క్రాప్ వేలంలో అవకతవకలు..

ఉన్నతాధికారుల నిర్ణయం మేరకే ఈ వేలం పాటను నిర్వహించారని ఎంఎస్‌టీసీ ఆధ్వర్యం లో ఈ–టెండర్లు పిలవగా 33 మంది డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొన్నారు. స్క్రాప్‌ను చూసుకునేందుకు పలువురు ఐడీపీఎల్‌ను సంద ర్శించినట్లుగా తెలుస్తోంది. కానీ ఐడీపీఎల్ స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వకుండా గోప్యంగా ఉంచారని పలువురు ఆరోపిస్తున్నారు.

◆ మూడేళ్ల క్రితమే వాల్యుయేషన్ వేయించి టెం డర్లు పెట్టకుండా ఇప్పుడు ఈ–టెండర్లు నిర్వహించడం పలు అనుమానాలకు తావుని స్తోంది. గతంలో వాల్యుయేషన్ వేసినప్పుడు స్క్రాప్ విలువ వందల కోట్ల రూపాయల విలువ అని విశ్రాంత ఉద్యోగులు అంటు న్నారు. కేవలం 67కోట్ల 93లక్షల రూపాయ లకే బొంబాయికి చెందిన ఓ కంపెనీకి టెండర్ దక్కింది. వెంటనే టెండర్ రీకాల్ చేసి మళ్లీ కొత్తగా టెండర్లు పిలవాలని టీఎస్‌టీఎస్ చైర్మన్ పాటిమీద జగన్‌మోహన్‌రావు డిమాండ్ చేస్తున్నారు.

టెండర్ల ప్రక్రియ అంతా పారదర్శకం: ఐడీపీఎల్ జీఎం

టెండర్ల ప్రక్రియ అంతా పారదర్శకంగా జరి గిందని ఐడీపీఎల్ జీఎం వై.రామకృష్ణారెడ్డి అన్నారు. ఐడీపీఎల్ బోర్డు నిర్ణయం మేరకే ఈ టెండర్లు ఆహ్వానించామని తెలిపారు. వాల్యువేటర్స్ నిర్ణయించిన దాని కంటే ఎక్కువ కోట్ చేసిన వారికే టెండర్ దక్కింద న్నారు. దీంట్లో ఎలాంటి అవకతవకలు జర గలేదని పేర్కొన్నారు.

అవకతవకలు జరిగాయి: టీఎస్‌టీఎస్ చైర్మన్

ఐడీపీఎల్ స్క్రాప్ వేలంలో అవకతవకలు జరి గాయని టీఎస్‌టీఎస్ చైర్మన్ జగన్‌మోహన్‌రావు అన్నారు. వెంటనే టెండర్లను రద్దు చేసి మళ్లీ ఈ టెండర్లను ఆహ్వానించాలని డిమాండ్ చేశ బూరు. కొందరు రాజకీయ నాయకుల స్వలాభమే టెండర్లలో అవకతవకలని ఆరోపిం చారు. టెండర్ల అవినీతిపై పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు.

ప్రజలకు కష్టం రాకుండా చూసుకునే బాధ్యత నాదే


ఇళ్ల పరిశీలన అనంతరం మాట్లాడుతున్న ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం ఇళ్ల పరిశీలన

మూసాపేట: జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం ఇళ్లను గత పాలకుల హయాంలో నాణ్యత లోపంతో నిర్మించ డంతో భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు అన్నారు. బుధ వారం ఆయన బాలాజీనగర్ డివిజన్‌లోని జేఎన్‌ఎ న్‌యూఆర్‌ఎం కాలనీలో ఇళ్లను పరిశీలించి మాట్లాడారు. వర్షం వచ్చిన ప్రతిసారి నీరు ఇళ్లలోకి చేరుతోందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకొ చ్చారు. స్థానికుల ఇబ్బందులను తెలుసుకొని వారికి తగిన పరిష్కారం చూపే విధంగా ఇళ్ల మర మ్మతుకు బుధవారం పనులు చేపట్టారు. ఇక్కడ ప్రజలకు కష్టం రాకుండా చూసుకునే బాధ్యత తన దేనని హామీ ఇచ్చారు. అదే విధంగా ఈ ఇళ్లను అద్దెకు ఇచ్చి ఈ ఇంటి యజమానులు బయట ఉం టే ఎవరైతే అద్దెకు ఉంటున్నారో వారికే ఈ ఇళ్లు అప్పగిస్తామన్నారు. నిరుపేదలని గుర్తించి వారికి ఇళ్లు ఇస్తే వారు కిరాయికి ఇచ్చుకోవడం సమం జసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, ఈఈ సత్యనారాయణ, డీఈ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం 137 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో కార్పొరేటర్‌లు పండాల సతీష్ గౌడ్, పగుడాల శిరీష తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన యువకులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి శేషాద్రినగర్ కమ్యూని టీహాల్‌లో బుధవారం చైతన్య యాదవ్, సంతోష్, మహేష్‌ల ఆధ్వర్యంలో యూత్ ఇంటరాక్షన్ కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. మంత్రి కేటీఆర్ ఎన్నో పరిశ్రమలను నగరానికి తీసుకొచ్చి యువతకు ఉద్యోగావకాశాలు లభించే విధంగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ సంద ర్భంగా ఫణి ముదిరాజ్, శ్రీధర్, విశ్వనాథరెడ్డి, లడ్డులతో పాటు 130 మంది యువకులు ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.


బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన యువకులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ నూతన కమిటీ


కమిటీ సభ్యులకు నియామకపత్రాలు అందజేస్తున్న టీపీసీసీ సభ్యుడు సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి: బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు రెడ్డివారి మధుగౌడ్ ఆధ్వర్యంలో బుధవారం బాలా నగర్ కాంగ్రెస్ నూతన కమిటీని నియమించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యుడు డా. సత్యం శ్రీరంగం వారికి నియామక పత్రాలు అందజేశారు. డివిజన్ జరల్ సెక్రటరీలుగా హేమంత్, శ్రీనివాస్ ముదిరాజ్, మహేందర్, షేక్ వాహజ్, ఉపాధ్యక్షు లుగా ప్రదీప్‌సింగ్, జామీర్, శ్రీనివాస్ ముదిరాజ్, బాలరాజ్, సుందరం నాయర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ లుగా రిషియాదవ్, శ్రీను, బాలాజీగౌడ్, చెన్నయ్య, ఖాదీర్, వినోద్, కిరణగౌడ్, రియాజ్, వెంకటేష్‌గౌడ్, సెక్రటరీలుగా శ్యామ్‌కుమార్, సత్యం యాదవ్, రుక్మద్దీన్, యుగంధర్ సాగర్ ముత్యాలు, నరేష్, పుట్టపాక మధు, దినేష్ నియమితులయ్యారు.

అనుబంధ సంఘాల అధ్యక్షుల ఎన్నిక...

అదే విధంగా డివిజన్ అనుబంధ సంఘాల అధ్యక్షు లను ఎన్నుకున్నారు. మహిళా కమిటీ అధ్యక్షురా లిగా రేణుక, ఉపాధ్యక్షురాలు తార, కౌసల్య, జన రల్ సెక్రటరీగా సాయి భారతి, యూత్ కమిటీ ప్రెసి డెంట్‌గా భరత్, యూత్ జనరల్ సెక్రటరీగా ఇమ్రా న్, ఓబీసీ సెల్ అధ్యక్షుడుగా నరేష్, వైస్ ప్రెసిడెం ట్‌గా సంతోష్, ఎస్‌సీ సెల్ అధ్యక్షుడిగా పుట్టపాక రాము, జనరల్ సెక్రటరీగా దినేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా మొహమ్మద్ హఫీజ్, ఉపాధ్యక్షుడిగా మజీద్, జనరల్ సెక్రటరీగా హలీంను ఎన్నుకు న్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రధాన కార్య దర్శి పుష్పారెడ్డి, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్, బండారి నవీన్‌గౌడ్, జహంగీర్, మహమ్మద్ సమీ, శేఖర్, గజానంద్, అనిల్ తదిత రులు పాల్గొన్నారు.

22 నుంచి 'సెల్ట్' తరగతులు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ క్యాంపస్ ఇంజి నీరింగ్ కాలేజీలో కొనసాగుతున్న ఇంగ్లిష్ శిక్షణ కేం ద్రం (సెల్ట్)లో ఈ నెల 22 నుంచి తర గతులు ప్రారంభంకానున్నట్లు డైరెక్టర్ ప్రొ.సవీన్ బుధవారం తెలిపారు. రెండు నెలల పాటు కొనసాగే శిక్షణకు పది ఆపైన విద్యార్హతలు గల అభ్యర్థులు ఈ నెల 20 వరకు దరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాలకు 7989903001 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

విదేశీ విద్యార్థుల నిధుల దుర్వినియోగం

- విశ్రాంత అధ్యాపకులు ప్రొ.అన్సారీ

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో విదేశీ విద్యార్థుల నిధులను వీసీ ప్రొ.రవీందర్ దుర్విని యోగం చేసినట్లు లింగ్విస్టిక్స్ విభాగం మాజీ హెడ్, విశ్రాంత అధ్యాపకులు ప్రొ.అన్సారీ ఆరోపించారు. ప్రస్తుతం ఓయూ వీసీగా కొనసాగుతున్న ప్రొ.రవీం దర్ 2017–2021 వరకు ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా పదవిలో కొనసాగిన సమయంలో విదేశీ విద్యార్థుల నుంచి ఫీజుల రూపేన మంజూరైన రూ.94 లక్షల నిధులను ఆయా విభాగాలకు అందజేయకుండా రూ.71 లక్షలను దారి మళ్లించినట్లు ఆధారాలు తమ వద్ద ఉన్నాయని అన్సారీ వివరించారు. ఆర్ట్స్ కాలే జీలోని లింగ్విస్టిక్స్ విభాగానికి అత్యధికంగా రావల సిన రూ.10 లక్షలను ఇవ్వలేదన్నారు. విదేశీ విద్యా ర్థుల నిధుల దుర్వినియోగం గవర్నర్ తమిళి సై, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో పాటు ఉన్నత విద్య ముఖ్య కార్యదర్శికి ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. వివరించారు. నిధుల దుర్వినియోగం పై సమగ్ర విచారణ జరిపించి వీసీ ప్రొ.రవీందర్ పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలి

గచ్చిబౌలి: ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా కొండా పూర్ రోడ్డు మూసివేతతో మూడు రోజులుగా ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు నానా ఇబ్బందులకు గురవుతున్న విషయం తెలి సిందే. మంగళవారం రాత్రి సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఐటీ కారిడార్‌లోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ సరళిని పరిశీలించారు. గచ్చిబౌలి జంక్షన్, క్యూ మార్ట్, రాడిసన్ హోటల్, ఐకియా గేట్‌నెంబర్ వన్, మైండ్ స్పేస్ జంక్షన్, సైబర్ టవర్స్‌ను పరిశీ లించారు. పోలీసులు అందుబాటులో ఉండి ట్రాఫిక్ సమస్య తలెత్త కుండా చూడాలని అధికారు లకు సూచించారు. ఆయన వెంట సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ నారాయణ నాయక్, ట్రాఫిక్ డీసీపీ హర్షవర్ధన్, మాదాపూర్ డీసీపీ శిల్ప వల్లీ, ఏడీసీపీ నంద్యాల నర్సింహారెడ్డి, ట్రాఫిక్ ఏడీసీపీ శ్రీనివాస్ రెడ్డి, మాదాపూర్ ఏసీపీ రఘునం దన్ రావు తదిరతులు పాల్గొన్నారు.


ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులు

ఓయూలో కలేకూరి ప్రసాద్ వర్ధంతి



ఉస్మానియా యూనివర్సిటీ: సామాజిక విప్లవకా రుడు కలేకూరి ప్రసాద్ వర్ధంతిని బుధవారం ఓయూలో ఘనంగా నిర్వహించారు. ఆర్ట్స్ కాలేజీ ఎదుట ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ (అం సా) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కలేకూరి ప్రసాద్ చిత్రపటానికి పూల మాలలు వేసి దళిత బహుజనుల చైతన్యానికి ఆయన చేసిన కృషిని కొని యాడారు. అంసా ఓయూ అధ్యక్షులు సామ సైదులు, విద్యార్థి నేతలు సురేష్, నవీన్, రాజేష్, సుధాకర్, మహేష్, రఘు, శివ, వంశీ పాల్గొన్నారు.

న్యూ ఎరా హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ


ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో న్యూ ఎరా పాఠశాల ఉపాధ్యాయులు

ఆల్విన్‌కాలనీ: ఇటీవల ప్రకటించిన 10వ తరగతి పరీక్షల ఫలితాల్లో వివేకానందనగర్ కాలనీలోని న్యూ ఎరా హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబ ర్చారు. 2022–23 విద్యా సంవత్సరంలో 16 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించినట్లు సంస్థ ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రెడ్డి వెల్లడించారు. ప్రతి సం వత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా 100 శాతం ఉత్తీర్ణతతో ముందున్నామని అన్నారు. 9 గ్రేడ్ పాయింట్లకు పైన 126 మంది విద్యార్థులు సాధిం చారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను బుధవారం సత్కరించారు. అనంతరం ఉపాధ్యా యులు, తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్య క్రమంలో అకడమిక్ ఇన్‌చార్జి అపర్ణ, ఉపాధ్యా యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పాలిసెట్

రాయదుర్గం: పాలిటెక్నికల్ కళాశాలల్లో ప్రవేశానికి సంబంధించిన పాలిసెట్–2023 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. గచ్చిబౌలి పరిసరాల్లో ఐదు పరీక్ష కేం ద్రాలను ఏర్పాటు చేయగా, విద్యార్థులంతా నిర్ణీత సమయానికే హాజరై పరీక్ష రాశారు. రాయదుర్గంలోని జీబిఎల్‌టీ, గచ్చిబౌలి జెడ్పీహెచ్‌ఎస్, మధురానగ ర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మణికొండ జెడ్పీహెచ్‌ఎస్, నార్సింగి జెడ్పీహెచ్‌ఎస్‌లలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను కోఆర్డి నేటర్ షేక్ ఎక్బాల్‌హుస్సేన్ పరిశీలించారు. విద్యార్థు లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పరీక్ష ప్రశాంతంగా జరిగేందుకు చర్యలు తీసుకున్నారు. కాగా, రాయదుర్గం జీబిఎల్‌టీ 150 మందికి 132 మంది(88శాతం). జెడ్పీహెచ్‌ఎస్ గచ్చిబౌలి 240కు 205 మంది(85.4శాతం), మధురానగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 240 మందికి 219 మంది(91.25శాతం), జెడ్పీహెచ్‌ఎస్ మణికొండలో 240కు 206 మంది(85.83), జెడ్పీహెచ్‌ఎస్ నార్సిం గిలో 300 మందికి 259 మంది (86.33శాతం) మం ది పరీక్షకు హాజరయ్యారని ఆయన తెలిపారు.

అనారోగ్య సమస్యలకు రక్తపోటు మూలం

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

గచ్చిబౌలి: ఆధునిక జీవన శైలి వల్ల రక్తపోటుకు గురయ్యే వారి సంఖ్య ఎక్కువగా ఉంటోందని, అదే అనారోగ్య సమస్యలకు దారి తీస్తున్నదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా బుధవారం కొత్తగూడలోని బొటానికల్ గార్డెన్‌లో హోలిస్టిక్ హాస్పిటల్ ఏర్పాటు చేసిన ఆటోమెటిక్ బీపీ చెకప్ మిషన్‌ను అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నిత్యం వ్యాయామం, యోగా చేయడం, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండటంతోపాటు జీవన శైలిలో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎప్పటికప్పుడు బీపీ పరీక్ష చేయించుకుంటే సరైన వైద్యం చేయించుకునేందుకు వీలుంటుందన్నారు. కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్, ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ కార్డియాలజిస్ట్ దయాసాగర్, హోలిస్టిక్ హాస్పిటల్ చైర్మన్ రామచం ద్ర తదితరులు పాల్గొన్నారు.


బొటానికల్ గార్డెన్‌లో ఆటోమెటిక్ బీపీ చెకప్ మెషిన్‌పై బీపీ పరీక్షించుకుంటున్న ఎమ్మెల్యే గాంధీ

20 నుంచి 'డ్రాగన్ ఫ్లై కిడ్స్ ఫెస్ట్'

సాక్షి, సిటీబ్యూరో: మాదాపూర్‌లోని ఇనార్బిట్ మాల్‌లో ఈ నెల 20 నుంచి డ్రాగన్ ఫ్లై థీమ్ తో ఉచిత ఎంట్రీతో కిడ్స్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్టు సంస్థ ప్రతినిధుల తెలిపారు. డ్రాగన్ ఫ్లై నేపథ్యంతో ఆహ్లాదకరమైన వినోద విజ్ఞాన కార్యక్రమాలు, తోలు బొమ్మలాటలు, మ్యాజిక్ షోలు, గేమ్‌లు, వర్క్‌షా ప్‌లు, మీట్ అండ్ గ్రీట్ సెషన్లు , లైవ్ షోలు ఉంటా యన్నారు. వచ్చే నెల 4 వరకూ కొనసాగే ఈ ఫెస్ట్‌లో 12 ఏళ్ల లోపు చిన్నారులు పాల్గొనవచ్చన్నారు.

కార్పొరేటర్ల డివిజన్ పర్యటన

- నేరుగా సమస్యలను పరిశీలించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

బాలానగర్: ఫతేనగర్ డివిజన్‌లోని శివశంకర్‌నగ ర్‌లో బుధవారం కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. కాలనీలో 75శాతం డ్రైనేజీ వాటర్ లైన్ పనులు పూర్తయ్యాయని మిగిలిన పనులను అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కాలనీలో పారిశుద్ధ్య సమస్య ఉందని స్థానికులు తెలపగా జీహెచ్‌ఎంసీ సిబ్బందిని పిలిచి మళ్లీ సమస్య తెలెత్తకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు భిక్షపతి, నాయకులు సాయినా థ్‌గౌడ్, విజయ్, శ్రీను, బస్వరాజు, శేఖర్, ఎల్లం నాగరాజు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.


శివశంకర్‌నగర్‌లో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

బాలానగర్ డివిజన్‌లో..

బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి బుధవారం గీతానగర్, నవజీవన్‌నగర్‌లలో ఈ పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికి తిరు గుతూ స్థానిక సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. కార్యక్రమంలో ఏఈ రషీద్, వాటర్‌వర్క్స్ మేనేజర్ అనిల్, నాయకులు పాల్గొన్నారు.


మూసాపేట డివిజన్‌లో పర్యటిస్తూ స్థానికులతో మాట్లాడుతున్న తూము శ్రావణ్‌కుమార్

నా దృష్టికి వచ్చిన సమస్యలన్నీ పరిష్కరిస్తా: సబిహా బేగం

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్‌లోని రామారా వునగర్, గణేష్‌నగర్, న్యూ రామారావు నగర్ లలో అధికారులతో కలిసి బుధవారం కార్పొరే టర్ సబిహా బేగం పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్య లన్నీ పరిష్కరిస్తానని అన్నారు. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించిన కార్పొరేటర్‌ను స్థానికులు శాలువాతో సత్కరించారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

మూసాపేట: డివిజన్‌లోని మూసాపేట గ్రామం, అంబేడ్కర్‌నగర్, బాబూ జగ్జీవన్‌రాంనగర్, యాదవ బస్తీ, చైతన్య బస్తీలలో రెండో రోజు మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ పాద యాత్ర చేశారు. గల్లీ గల్లీకి వెళ్లి స్థానికుల సమస్య లను అడిగి తెలుసుకున్నారు. వార్డు కార్యాలయం వెనుక వీధిలో మ్యాన్‌హోల్స్ దెబ్బతిని డ్రైనేజీ నీరు బోరు బావిలోకి చేరుతోందని స్థానికులు తెలి పారు. సమస్య విన్న వెంటనే వాటర్‌వర్క్స్ అధి కారులకు సమస్యను వివరించారు. వీలైనంత త్వరగా డివిజన్‌లో దెబ్బతిన్న మ్యాన్‌హోళ్లకు మర మ్మతులు చేపట్టాలని సూచించారు. డ్రైనేజీలో నుంచి తొలగించిన వ్యర్థాలను అక్కడే వదిలేయ కుండా తొలగించాలని ఆదేశించారు. అదే విధం గా అవసరమైన చోట్ల రోడ్లకు ప్యాచ్‌వర్క్ చేప ట్టాలని సూచించారు. మాజీ కార్పొరేటర్ బాబు రావు, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, జిల్లా గోపాల్, కర్క రవీందర్, టి. శ్రీనివాస్, బాబు రావు, వేణు, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీని ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతా

కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీకాలనీ 3వ ఫేజు, ధర్మారెడ్డికాలనీ ఫేజ్–1లలో బుధవారం కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు పాద యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యలు అడిగి తెలు సుకున్నారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ సంభాల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరిం చాలని అధికారులకు సూచించారు. నూతనం గా నిర్మిస్తున్న ఎన్‌టీఆర్ జిల్లా పరిషత్ పాఠ శాల పనులను పరిశీలించారు.

◆ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారాలతో కేపీహెచ్‌బీ ఆదర్శవంతమైన డివిజన్‌గా మారిందన్నారు. అందుకు నిదర్శ నమే పార్కులు, ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్ బ్రిడ్జ్‌లు, ఇండోర్ స్టేడియాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ ఆనంద్, హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేష్, డాక్టర్ సల్మాన్, ఎస్ఎస్ జమీర్, ఎస్ఆర్‌కె శ్రీనివాస్, ఎస్ఎఫ్ఏ శివ, సూరి, అర్బన్ ఫారెస్ట్రీ మమత, ఎన్విరాన్‌మెంట్ విశ్వనాథ్, వీధిలైట్ల పుల్లారావు, విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.


కేపీహెచ్‌బీ డివిజన్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు